




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 17 సెప్టెంబర్ 2025


# జోరుగా ఇసుక దందా

## -అనుమతులు లేకుండానే ఇసుక అక్రమ రవాణా
## -చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారులు, పోలీసులు

**సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:**

రూరల్ మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా జోరుగా కోనసాగుతోంది. మండల పరిధిలో ఇసుక దొరకకపోవడంతో సిద్దిపేట పట్టణంలోని డంపుల నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా మినీ గూడ్స్ (టిప్పర్) లలో వివిధ గ్రామాలకు పంపిణీ చేస్తున్నారు. కాగా సిద్దిపేట నుండి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మినీ గూడ్స్ టిప్పర్ల



మిగతా 2 లో..

# సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్
# రహదారి నిర్మాణం అవసరం
## ఎంపీ రఘునందన్ రావు



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం శివారు లింగంపల్లి కూడలి నుంచి సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ వరకు చిన్న వాగు పైభాగం మీదుగా రహదారి నిర్మించాల్సిన అవసరం ఉందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కరుణన్తో కలిసి ఎంపీ సోమవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. గత ఏడాది నుంచే ఈ రహదారి అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని, ప్రస్తుత డైరెక్టర్ కమిషనర్ ఆర్వీ అరుణ్ను పలుసార్లు సంప్రదించిన విషయాన్ని ఎంపీ గుర్తు

మిగతా 2 లో..

## సంగారెడ్డి, సదాశివ పేట మున్సిపాలిటీ ల పై
# జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష

## మున్సిపల్, పబ్లిక్ హెల్త్, అర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్ అధికారుల తో సమీక్ష నిర్వహించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సదాశివ పేట, సంగారెడ్డి మున్సిపాలిటీ లలో మిషన్ భగీరథ నీరు ఎర్రగా వస్తున్నాయి, నీటి నాణ్యత లేదనే ఫిర్యాదులు ఉన్నాయని అధికారులకు వివరించిన జగ్గారెడ్డి సంగారెడ్డి , సదాశివపేట రెండు మున్సిపాలిటీ లలో కొత్త కాలనీల కు అవసరమైన పైప్ లైన్లు పై వివరాలు రెడీ చేయండని అధికారులకు సూచించారు.మంజీరా వాటర్ స్కీమ్ లో భాగంగా సదాశివపేట మున్సిపాలిటీ కి ఒక ఇంటెక్ వెల్, ఫిల్టర్ బెడ్ తో పాటు నాణ్యత గల పైప్ లైన్ లు ఏర్పాటు చేయాలని అలాగే సంగారెడ్డి మున్సి పాలిటి కి అదనంగా ఫిల్టర్ బెడ్, ఇంటెక్ వెల్ ఏర్పాటు చేయాలని గతం లో సంగారెడ్డి మున్సిపాలిటీ లో నాలుగు వార్డులకు కలిపి ఒక ట్యాంక్ చొప్పున ఏర్పాటు చేశామని తెలిపిన జగ్గారెడ్డి ఇప్పుడు కూడా పెరిగిన కాలనీ లకు సరిపడా ట్యాంక్ ల ఏర్పాటు కు ప్రాజెక్ట్ ప్రతిపాదనలు సిద్దం చేయ మని అధికారులను ఆదేశించారు. యాభై ఏళ్లకు సరిపడా పైప్ లైన్ల నిర్మాణం ఉండాలి వచ్చే నెల 15 వ తేదీ లోపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుందని ఈ విషయం పై దామోదర్ రాజనర్సింహా తో సైతం మాట్లాడానన్న జగ్గారెడ్డి ఈనెల 30 వరకు మంజీరా సరఫరా కు సంబంధించి కన్సల్టెన్సీ ప్రతినిధులు పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ రెడీ చేయాలని సూచించారు. నేను, నిర్మలా కలిసి ఈ ఎన్ సి ని కలిసి ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్ మిట్ చేస్తామన్న జగ్గారెడ్డి కొత్త కాలనీలకు సరిపడా



మిగతా 2 లో..

## 15 ఏళ్లు గడిచిన భూములు కోల్పోయిన
# రైతులకు ఇంటి స్థలాలు ఇవ్వని ప్రభుత్వాలు

### పరిశ్రమలకు భూములు తక్షణం
### రైతులకు మాత్రం వాగ్దానాలే
### డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు అర్ధాంతరంగా
### ఆగిపోయి నీరు ఉపయోగాలు ఉన్నాయి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

15 సంవత్సరాల క్రితం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని రైతుల నుండి సేకరించిన భూములు ఇప్పటికీ లబ్ధిదారులకు అందలేదు



మిగతా 3 లో..

# సంగారెడ్డి, సదాశివ పేట మున్సిపాలిటీ ల పై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష



(మొదటి పేజీ తరువాయి..)

నిర్మాణం చేయండని అధికారులను కోరారు.అడ్జెస్ట్ మెంట్ మైండ్ తో తాత్కాలిక ప్రతిపాదనలు తయారు చేయవద్దని రానున్న యాభై ఏళ్లకు సరి పడేలా డిజైన్ సిద్ధం చేయండి సీఎం దగ్గర నుండి నిధులు తెస్తా, ప్రతిపాదనల విషయం లో అధికారులు కాంప్రమైజ్ కావద్దు అన్న జగ్గారెడ్డి ఈ రెండు మున్సిపాలిటీ లకు మిషన్ భగీరథ నుండి కాకుండా, డైరెక్ట్ గా మంజీరా నీరు సరఫరా కావాలి... ఇదే నా టార్గెట్ అని జగ్గారెడ్డి అన్నారు. ఏక కాలంలో రెండు గంటల పాటు మున్సిపాలిటీ మొత్తానికి మంజీరా నీరు రావాలి సదాశివపేట మున్సిపాలిటీ లో ఇప్పుడున్న జనాభా కు అదనంగా మరో యాభై వేల జనాభా కు సరిపడా ట్యాంక్ ల నిర్మాణం జరగాలి రానున్న రెండు సంవత్సరాల లో ఈ రెండు మున్సిపాలిటీ లకు మంజీరా నీటి సరఫరా ప్రాజెక్ట్ పూర్తి కావాలన్నదే నా ఉద్దేశ్యం అని సదాశివ పేట మున్సిపాలిటీ కి డైరెక్ట్ గా సింగూర్ ప్రాజెక్ట్ నుండే 25 ఎం ఎల్ డి నీటిని తీసుకునేలా ఇరిగేషన్ ఈ ఎన్ సి కి, మున్సిపల్ సెక్రటరీ కి, ఇరిగేషన్ మంత్రి కి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం సంగారెడ్డి మున్సిపాలిటీ కి భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా 50 ఎం ఎల్ డి నీటి నీ మంజీరా బ్యారేజ్ నుండి తీసుకునేందుకు సంభదిత ఉన్నతాధికారుల కు , మంత్రి కి లెటర్ లు ఇవ్వాలని నిర్ణయం సదాశివ పేట మున్సిపాలిటీ కి ప్రస్తుతం రోజు కు గంటన్నర నీరు సరఫరా చేయాలంటే ఏం చేయాలి? అని అధికారులకు ఆదేశం. తాళ్ళపల్లి లోని 10 ఎం ఎల్ డి ఫిల్టర్ బెడ్ నుండి సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రత్యేక లైన్ వేసి సరఫరా చేస్తే , ఇక్కడి కేటాయింపుల నుండి సదాశివపేట మున్సిపాలిటీ కి నీటి సరఫరా అడ్జెస్ట్ చేయొచ్చని జగ్గారెడ్డి కి తెలిపిన అధికారులు అందుకోసం 10 కోట్లు కావాలని అడిగిన అధికారులు సంగారెడ్డి నియోజకవర్గం లో నీటి సరఫరా కు ఉన్న చిన్న చిన్న ఇబ్బందులు, వినియోగం లో లేని ఓవర్ హెడ్ ట్యాంక్ లను పునరుద్ధరించేందుకు మరొక 5 కోట్ల నిధుల కోసం మంత్రి సీతక్క కు లెటర్ రాయాలని నిర్ణయంతాళ్ళపల్లి ఫిల్టర్ బెడ్ నుండి ప్రత్యేక లైన్ వేస్తే సంగారెడ్డి, కంది మండలాల్లోని 54 గ్రామాలకు మంజీరా నీటి సరఫరా చేయడం తో పాటు, సదాశివ పేట మున్సిపాలిటీ కి నీటిని అడ్జెస్ట్ చేయొచ్చని తాళ్ళపల్లి నుండి పైప్ లై న్ నిర్మాణానికి సంబంధించిన నిధుల కోసం మంత్రి సీతక్క కు లెటర్ ఇవ్వాలని నిర్ణయం సంగారెడ్డి , కంది మండలాల్లో నీ 18 తండాల్లో నీటి సరఫరా కు ఉన్న ఇబ్బందులు, సమస్యలపై సర్వే చేయాలని అధికారులకు ఆదేశం సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు సంబంధించి గ్రామాల్లో , తాండాల్లో , కొత్త కాలనీల్లో అవసరమైన చోట ట్యాంక్ ల నిర్మాణానికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచన

సీఎం తో పాటు మున్సిపల్ ఈఎన్సి కి లెటర్ ఇవ్వాలని నిర్ణయం

రాజం పేట నుండి హాస్టల్ గడ్డ ఈద్గా వరకు రోడ్ నిర్మాణం కు , ఫిల్టర్ బెడ్ లో సి సి రోడ్డు నిర్మాణానికి దసరా తర్వాత శంకుస్థాన జరగాలి, వెంటనే పనులు ప్రారంభం కావాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు.

# జోరుగా ఇసుక దందా



(మొదటి పేజీ తరువాయి..)

ను డ్రైవర్లు అతి వేగంగా నడపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాగా ఈ వాహనాలు రోడ్డుపై వెళ్తున్న సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా మండలానికి చెందిన రెవెన్యూ అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరించడంతోనే ఇసుకదందా మూడు పూవులు ఆరు కాయలు అన్నట్టుగా సాగుతోంది. ఇటీవల కాలంలోనే వారం రోజుల క్రితం పుల్లూరు నుండి రాఘవపూర్ వెళ్లే దారిలో అతివేగంగా వెళ్లిన ఓ మినీ గూడ్స్ టిప్పర్ బోల్తా పడింది. ఆ సమయంలో ఇతర వాహనాలు ఏవి లేకపోవడంతో ప్రమాదం తప్పింది, లేకపోతే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగి ఉండేదని ప్రజలు అనుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు, పోలీసులు స్పందించి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ రహదారి నిర్మాణం అవసరం

(మొదటి పేజీ తరువాయి..)

నుంచి వెళ్తున్న చిన్నబాబు ఆక్రమణలను తొలగించాలని కూడా ఆయన కమిషనర్‌ను కోరారు.అదేవిధంగా, పటాన్చెరు నుంచి ఇంద్రేశం వైపు, నోవాపాన్ కూడలి నుంచి కర్దలూరు వైపు వెళ్లే రహదారులను వెడల్పు చేసి విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.





# చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దు ఎస్సై మధుసూదన్ రెడ్డి




**కల్హేర్ మేజర్ న్యూస్**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని గొప్పగా చదవాలని కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేసిన వెల్కమ్ పార్టీ కార్యక్రమానికి ఎస్సై మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఇప్పుడు ఎంజాయ్ చేస్తే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని అన్నారు చదువుపై శ్రద్ధ పెట్టి గొప్పగా చదివితే జీవితంలో అన్ని సాధించవచ్చు అన్నారు చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో రాయికోడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ (శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయంలో జన్మదిన వేడుకలను అదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు, కార్యకర్తలు,బంధుమిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు శాలువలతో సన్మానించి స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని దీవించారు ఈ కార్యక్రమంలో శ్రీ వీరభద్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,శివకుమార్, గువ్వ భీమన్న, నర్సింలు, ఆలయ సామి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి వారి కుమారుని దీవించారు

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## భారీ వర్షానికి పొంగి పొర్లిన వాగులు చెరువులు - నిలిచిన రాకపోకలు -తహసీల్దార్ దత్తారెడ్డి



**రేగోడు మేజర్ న్యూస్:**

మండలంలోని కొండాపూర్-జగిర్యాల చెరువు పొంగి అలుగు పారడంతో రాకపోకలు నిలిపి వేసిన తహసీల్దార్ దత్తారెడ్డి. వాహనదారులు ప్రజలు అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించారు. మర్పల్లి, జరగిర్యాల, ప్యారారం,చౌదర్ పల్లి, రేగోడు కు వెళ్ళే రహదారులు అన్ని చెరువు, వాగులు పొంగిపొర్లి రోడ్లన్ని వర్షపునీరు ఉధృతికి ప్రజల, వాహనాదారుల రాకపోకలు నిలిపివేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోచయ్య,గిర్దావర్ లు ఫెరోజ్,విజయలక్ష్మి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 15 ఏళ్లు గడిచిన భూములు కోల్పోయిన

# రైతులకు ఇంటి స్థలాలు ఇవ్వని ప్రభుత్వాలు

ప్రభుత్వాలు మారినా వాగ్దానాలు మాత్రం మారలేదు. రైతులు ఇచ్చిన భూములు పరిశ్రమలకు, ప్రైవేటు ప్రాజెక్టులకు తక్షణమే కేటాయించబడుతుండగా, పేదలకు ఇళ్లు మాత్రం కలగానే మిగిలిపోతున్నాయి.

భూముల వివరాలు

తో గర్ పల్లి శివారు 418 సర్వే నంబర్ ం 44 ఎకరాలు అసైన్డ్ భూమి అలియాబాద్ శివారు 29 సర్వే నంబర్ అసైన్డ్ భూమి 8 ఎకరాలు 20 గుంటలు మొత్తం భూమిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు స్థలాలు ఇవ్వాలని ఉద్దేశంతో సేకరించింది. లబ్ధిదారులకు 80 గజాల చొప్పున ప్లాట్లు ఇచ్చినప్పటికీ, అమలు మాత్రం మధ్యలోనే ఆగిపోయింది. ప్రభుత్వాల వాగ్దానాలు 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం: పాత ప్లాట్లను రద్దు చేసి, "అర్హులందరికీ 125 గజాల ఇళ్లు ఇస్తాం" అని హామీ ఇచ్చింది. కానీ అమలు కాలేదు. 2018లో టీఆర్ఎస్ రెండోసారి: ఎఫ్ సి ఐ గోదాములు, స్టేడియం నిర్మాణం కోసం భూమి ప్రతిపాదనలు చేసి వదిలేసింది. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం: పాత ప్రతిపాదనలు రద్దు చేసి, తోగర్ పల్లి భూమిలోని 44 ఎకరాలను టీజీఐఐసి ద్వారా ప్రైవేటు పరిశ్రమలకు విక్రయించినట్లు సమాచారం.



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గతి

అలియాబాద్ భూమిలో 50 ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి నిరుపేదలైన లబ్ధిదారుల ఇచ్చారు. మిగతా భూభాగంలో అపార్ట్మెంట్ తరహా ఇండ్లు నిర్మాణం ప్రారంభమై, స్లాబ్ వరకు కట్టి ఆగిపోయాయి. ప్రస్తుతం అవి నిరుపయోగంగా, పాడైపోతూ నిలిచిపోయాయయి

రైతుల సంఖ్య

అలియాబాద్ రైతులు 22 మంది తొగరుపల్లి రైతులు 71 మంది ఇప్పటికీ వారికి ఇళ్ల స్థలాలు కానీ, నష్టపరిహారం కానీ అందలేదు.

రైతుల డిమాండ్ 1. భూమికి భూమి ఇవ్వాలి లేదా2. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి3. ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలను పూర్తి చేసి ఇవ్వాలిప్రభుత్వాలు పరిశ్రమలకు భూములు అమ్మడానికి వెంటనే నిర్ణయాలు తీసుకుంటాయి. కానీ రైతుల నుండి సేకరించిన భూముల విషయంలో మాత్రం కాలయాపన, నిర్లక్ష్యం తప్ప మరేమీ కనిపించడం లేదు. 15 ఏళ్లుగా ఇళ్లు స్థలాల కోసం ఎదురుచూస్తున్న పేదలు, భూములు కోల్పోయిన రైతులు ఇప్పుడు ఒక్క మాటే చెబుతున్నారు"ఇంటి స్థలమా.. లేక నష్టపరిహారమా.. ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాల నీ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

# వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సభను జయప్రదం చేయండి.



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

బుధవారం రోజున సంగారెడ్డి పట్టణంలో పి ఎస్ ఆర్ గార్డెన్ లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు గారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు గారు హాజరవుతున్నారని , ప్రజలందరూ ఈ సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.నైజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఎర్రజెండా చేత పట్టుకొని భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించడం జరిగింది, ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలోనే చెప్పుకోదగ్గ ప్రముఖమైన పోరాటం. ఈ పోరాటం వలన పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టులకు మాత్రమే ఉంది. ఇంతటి మహత్తర పోరాటాన్ని నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన రేపు సంగారెడ్డి పట్టణంలో పిఎస్ఆర్ గార్డెన్ లో వార్షికోత్సవ ఉంటుందని ఈ సభలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజకు సన్మానం



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మండల పరిషత్తు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంఈఓ కుమారస్వామి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో విద్యాభివృద్ధికి సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. మానవ వనరుల అభివృద్ధిలో విశేష సేవలను అందిస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజకు ఎంఈఓ , జెడ్పిహెచ్ఎంలు విజయ్ కుమార్ , తదితరులు జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. అవార్డు అందుకోవడం పై ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు, జడ్పీహెచ్ఎంలు, సీఆర్పీలు సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ రాయికోడ్ మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మంగళవారం నాడు పరామర్శించారు,పాంపాడ్ గ్రామంలో ఒగ్గు నర్సింలు, కుస్నూర్ గ్రామంలో శేషిరావు కులకర్ణి,రాయికోడ్ గ్రామంలో మోట్లకుంట రాములు,మాచుల చోటుసాబ్ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ , ఎంపీపీ కో ఆప్షన్ నెంబర్ ఆభేద్ పటేల్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు , మల్లేష్ యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగేష్,మాజీ సర్పంచులు సంగమేశ్వర్ పాటిల్, శంకర్, చంద్రశేఖర్, వరం ఉప అధ్యక్షుడు తుకారాం, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ,మాణిక్యం, బస్వరాజ్ పటేల్, మరియు తదితరులు పాల్గొన్నారు

## భవాని మాత మందిరంలో నవరాత్రుల దీక్షదారులు ఏర్పాటు చేసిన పూజలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ దెగుల్వాడి గ్రామ పరిధిలోని తండా గ్రామ దీక్షదరుల తండా పెద్దలు యువకుల ఆహ్వానం మేరకు మంగళవారం భవాని మాత నవరాత్రుల దీక్ష స్వీకరించినా భక్తులు హెూమం పూజలో పాల్గొనీ పౌర దేవి మఠం పూజలు శేఖర్ మహారాజ్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆ భవాని మాత అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదలు ప్రసాదాలు స్వీకరించి మహారాజు ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కి మహారాజ్ మరియు కమిటీ సభ్యులు శాలువా తో సన్మానం చెసి తీర్థప్రసాదలు అందజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచులు శివాజి పరుశరామ్ గణేష్ ముదిరాజ్ సంజీవ రెడ్డి బి.రాజు మారుతీ లక్ష్మణ్ రాథోడ్ ధన్ సింగ్ నాందేవ్ జైపాల్ యువకులు దీక్ష దారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు





## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందజేత

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండల్ గ్రామానికి చెందిన మురళికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 60,000 వేల రూ, చెక్కును జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ ఆదేశాల మేరకు మంగళవారం లబ్ధిదారునికి పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గిరిజ శెట్కర్ అందజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి రవి గౌస్ తదితరులు పాల్గొన్నారు

## కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న ముస్లిం శ్మశానవాటికలో గతంలో భారీవర్షాలకు దెబ్బతిన్న కాంపౌండ్ వాల్ కూలిపోవడంతో స్థానిక కార్పొరేటర్ గారు పర్యటించి,జిహెచ్ఎంసి ద్వారా సుమారు 7.00 లక్షలతో కాంపౌండ్ వాల్ రేసింగ్ మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులను ఈరోజు రామచంద్రాపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు స్థానిక మైనారిటీ సోదరులతో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు.వారితో మైనారిటీ నాయకులు అబ్దుల్ ఘనీ,అబ్దుల్ గఫర్,అబ్దుల్ ఖదీర్,హబీబ్ జానీ,కిరోసిన్ హబీబ్,పీటర్ పాల్స్,అక్బర్, నయీమ్, అహ్మద్, అక్బర్,అలీ బాబా, మొయినుద్దీన్, సామ్రాట్, శాంతమ్మ, శ్రీశైలం,ఇబ్రహీం,ఇర్ఫాన్,హన్మంతు తదితరులు.



## శిథిల వ్యవస్థలో సబ్ స్టేషన్ కార్యాలయం



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని 33 /11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం శిథిలా వ్యవస్థలోకి మారింది. గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు భవనం పూర్తిగా ఉరవడంతో గదిలో కూర్చోలేని పరిస్థితి నెలకొందన్నారు. భవనం ఎప్పుడు కూలిపోతుందో అనే పరిస్థితిలో ఉన్నామని ఆపరేటర్లు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి నూతన భవనం ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతున్నారు.

## రైతులకు యూరియా బస్తాల పంపిణీ



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో మంగళవారం గ్రామానికి 540 యూరియా బస్తాల లోడ్ రావడంతో గ్రామస్తులకు రేషన్ కార్డు ద్వారా ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు దయాకర్ మాట్లాడుతూ యూరియా కొరతా నేపథ్యంలో గ్రామంలో రేషన్ కార్డు ద్వారా యూరియా బస్తాలను రైతులకు అందించామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో రైతులకు యూరియా బస్తాలను తీసుకెళు న్నారని తెలిపారు. అలాగే గతంలో గ్రామానికి సొసైటీ సబ్ సెంటర్ ఉండేదని కొన్ని అనివార్య కారణాల వల్ల మూసివేయడం జరిగిందని మళ్లీ సబ్ సెంటర్ ను పున: ప్రారంభించుకొని రైతులకు యూరియా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,సొసైటీ సీఈఓ గోపాల్ రెడ్డి, సిద్ధ రాములు, ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజేందర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**రేగోడు మేజర్ న్యూస్:**

సీజనల్ వ్యాదులు, ఆక్సిడెంట్ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెదక్ కోఆర్డినేటర్ రవికుమార్ 108 అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. వైరల్ వ్యాదులు, ఆక్సిడెంట్ కేసులను త్వరిత గతిన రోగికి హాస్పిటల్ కు చేరవేసి వారి ప్రాణలను కాపాడాలని అన్నారు. పలు రిజిష్టర్లను, మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పైలెట్ మహేశ్వర్,ఈఎంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సదాశివపేట మండల కురుమ సంఘం అధ్యక్షుని గా ఎన్నికైన నర్సింలును ఘనంగా సన్మానించిన జగ్గారెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయం లో సదాశివపేట మండల కురుమ సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన శివలింగు నరసింహులు ను టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిర్మల జయప్రకాష్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జూలకంటి అంజన్న సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చాట్ల సిద్ధన్న సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు గొల్ల నవీన్ కుమార్ గంగన్న ప్రభు మంతుర్ కృష్ణ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన..

# జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్..





**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక పర్యటనలో భాగంగా మంగళవారం రోజున జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ దుబ్బాక లో పర్యటించారు. ఈ సందర్భంగా దుబ్బాక పట్టణంలో 15వ వార్డు 6వ వార్డ్ చేర్వపూర్ నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి జిల్లా నందు దుబ్బాక పట్టణం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వెనకబడి ఉందన్నారు. ముగ్గులు పోసిన వారియొక్క ఇండ్లు అన్ని ఈ వారం రోజులలో బేస్మెంట్ లెవల్ వరకు పూర్తిచేయించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు తొందరగా పూర్తి కావడానికి పలు సూచనలు తెలియజేశారు. దసరా వరకు కొన్ని ఇండ్లు గృహప్రవేశం కొరకు పూర్తి చేయాలనీ లబ్దిదారులకు మేస్త్రిలకు సూచించారు. అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ వెంట దుబ్బాక పట్టణ మున్సిపల్ కమిషనర్ కళ్యాణ రమేష్ వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు

## రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు....

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.....




**మద్దూర్/మేజర్ న్యూస్.....**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతనగా దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామ బురుజు వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు ముఖ్యఅతిథిగా హాజరై బురుజు వద్ద అమరవీరులకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో సాగినటువంటి పోరాటంలో ఒకే రోజు 98 మంది అమరులయ్యారని అన్నారు. పెట్టి చాకిరికి గురవుతున్న ప్రజలకు భూస్వాముల నుండి 10 లక్షల ఎకరాల భూములు గుంజి భూమిలేని నిరుపేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులది ఎర్రజెండాదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులని అన్నారు. ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ మేము వారసులమని చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని వాటిని పేదలకు పంచె దమ్ము బిజెపికి ఉంద అని రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. బైరాన్ పల్లి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని అర్హులైన పోరాట యోధులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బైరాన్ పల్లి చరిత్రను భావితరాల కోసం పాఠ్యాంశాల్లో చేర్చాలని అన్నారు. గ్రామంలో అర్హులుగా ఉండి లిస్ట్ ఇచ్చినా కూడా ప్రభుత్వం వారికి పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. అమరుల ఆశయాలు నెరవేర్చే దిశగా ప్రజారాజ్యం స్థాపించే వరకు అలుపెరగని ఉద్యమాలు చేస్తామన్నారు. అమరుల ఆశయాలు సాధించేందుకు ప్రజలు పోరాటాలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడత రవీందర్, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అత్తిని శారద, జాలిగపు శిరీష, దాసరి ప్రశాంత్, చర్యల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు దూల్మిట్ట మండల కార్యదర్శులు ఎండి షఫీ, పోతిరెడ్డి రాజు, బైరాన్ పల్లి గ్రామ నాయకులు భూషణ బోయిన రాజు, సంపత్, మర స్వామి, వల్లంపట్ల గ్రామ శాఖ కార్యదర్శి వేల్పుల విజయ్ కుమార్, ప్రశాంత్, నవీన్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీజన్ మారితే వచ్చే డిప్రెషన్ గురించి తెలుసా?



సీజన్ మారడం వల్ల కూడా చాలామందిలో డిప్రెషన్ వస్తుందని మీకు తెలుసా? ఇలా సీజన్ తో పాటు వచ్చే డిప్రెషన్‌ను సీజనల్ డిప్రెషన్ లేదా 'సీజనల్ ఎఫెక్టివ్? డిజార్డర్(ఎస్ఏడీ)' అంటారు. వింటర్ మొదలయ్యే ముందు ఇలాంటి డిప్రెస్డ్ లక్షణాలు కనిపిస్తాయట. అందుకే దీన్ని 'వింటర్ బ్లూస్' అని కూడా అంటారు.

కారణాలివే..

సాధారణంగా శరీరం పాటించే బయో క్లాక్‌లో మార్పులొచ్చినప్పుడు హార్మోన్ లెవల్స్ తగ్గి ప్రవర్తనలో మార్పులొస్తాయి. ఉదయాన్నే నిద్ర లేవడం నుంచి రాత్రి పడుకునేవరకు ఉండే టైం టేబుల్, డైట్.. ఇలాంటివి వింటర్‌లో కాస్త మారుతుంటాయి. దీనివల్ల బయో క్లాక్ డిస్టర్బ్ అవుతుంది. తద్వారా సెరటోనిన్, మెలటోనిన్ హార్మోన్స్ తగ్గుతాయి. ఈ కారణం చేత చలికాలంలో కొంతమందికి డిప్రెస్డ్‌గా అనిపిస్తుంది. దీంతోపాటు వ్యాయామం చేయకపోవడం, విటమిన్%–%డి లోపించడం కూడా ఈ తరహా డిప్రెషన్‌కు కారణాలని డాక్టర్లు చెప్తున్నారు.

వీరిలో ఎక్కువ

ఒత్తిడి, డిప్రెషన్‌తో బాధపడుతున్న వాళ్లు, ఇతర మానసిక సమస్యలు ఉన్నవాళ్లకు సీజనల్ డిప్రెషన్ వచ్చే అవకాశాలు ఎక్కువ అని డాక్టర్లు చెప్తున్నారు. ముఖ్యంగా ముప్పై ఏళ్లలోపు వ్యక్తులకు ఈ తరహా డిప్రెషన్ వస్తుంటుంది. కొంతమందిలో వారసత్వంగా కూడా రావొచ్చు. కారణం లేకుండానే బాధగా అనిపించడం, ఒత్తిడి, నీరసం, ఏకాగ్రత లోపించడం వంటివి ఈ తరహా డిప్రెషన్ లక్షణాలు.

జాగ్రత్తలు ఇలా.. సీజనల్ డిప్రెషన్.. సీజన్‌తో పాటే ఆటోమేటిక్‌గా తగ్గుతుంది. అంటే వింటర్ పోయి సమ్మర్ వచ్చే టైంకి హార్మోన్ లెవల్స్ మారిపోతాయి. కానీ, డిప్రెషన్ వల్ల కొంతమంది కుంగిపోయే అవకాశం ఉంది. ఆ ప్రభావం మానసిక ఆరోగ్యంపై పడుతుంది. కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. డిప్రెషన్‌గా అనిపిస్తున్నవాళ్లు రోజూ టైంకి తినడం, వ్యాయామం చేయడాన్ని అలవాటు చేసుకోవాలి. చలికాలంలో కామన్ గా ఉండే బద్ధకాన్ని తగ్గించి యాక్టివ్ గా ఉండే ప్రయత్నం చేయాలి. రోజూ ఒకే టైం టేబుల్ ఫాలో అవ్వాలి. ఒకే టైంకి నిద్ర పోవాలి. చలికాలంలో వేడిగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. హెల్దీ ఫ్యాట్స్ తో కూడిన డైట్ తీసుకోవాలి. డిప్రెస్డ్ గా అనిపించే వాళ్లు ఒంటరిగా ఉండకుండా మనుషులతో కలుస్తుండాలి. ఈ తరహా డిప్రెషన్ మరీ ఎక్కువైతే డాక్టర్ సలహా తీసుకోవచ్చు.

# ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలపై 30,000 సబ్సిడీ..

**- ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం!**

ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన తర్వాత వాహనాల కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తున్నాయి. ఇక ద్విచక్ర వాహనాలలో కూడా చాలా ఎలక్ట్రిక్‌వి వచ్చాయి. అయితే ఓ ప్రభుత్వం ఎలక్ట్రిక్ ద్విచక్ర వానాలపై ఏకంగా రూ.30,000 వరకు సబ్సిడీ అందించేందుకు నిర్ణయించింది..

ఒడిశా ప్రభుత్వం రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్ సబ్సిడీని రూ20,000 నుండి రూ.30,000 కు పెంచాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ఒడిశా ప్రభుత్వం తన కొత్త డ్రాఫ్ట్ పాలసీ 2025 లో ఈ నిబంధనను చేర్చింది. ఇది పరిశ్రమ వ్యక్తుల నుండి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించిన తర్వాత ఐదు సంవత్సరాల పాటు అమలు చేయనుంది.ఒడిశా ప్రభుత్వం రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్‌పై ప్రతి బ్యాటరీ సామర్థ్యానికి రూ.5,000 ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఈ సబ్సిడీ గరిష్ట పరిమితి రూ.30,000. గతంలో ఈ గరిష్ట సబ్సిడీ రూ.20,000. ఈ పెరుగుదల రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు డిమాండ్ పెరుగుతుందని ఒడిశా ప్రభుత్వం భావిస్తోంది.

టాక్సీలకు 2 లక్షల వరకు సబ్సిడీ:

మీడియా నివేదికల ప్రకారం.. ఇప్పుడు అధిక బ్యాటరీ సామర్థ్యం కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లు, ద్విచక్ర వాహనాలు మార్కెట్లోకి వచ్చాయని, అందువల్ల ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని తదనుగుణంగా పెంచాలని నిర్ణయించిందని ఒక ప్రభుత్వ అధికారి తెలిపారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఒడిశా ప్రభుత్వం బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, టాక్సీలు, ట్రక్కులు, బస్సులకు కూడా సబ్సిడీని అందిస్తుంది. 2030 వరకు అమలులో ఉండే ప్రతిపాదిత %జుఎ% పాలసీ 2025 ప్రకారం.. ఒడిశా ప్రభుత్వం నాలుగు చక్రాల తేలికపాటి మోటారు వాహనాలు (రవాణా) లేదా టాక్సీలకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని రూ.1.50 లక్షల నుండి రూ.2 లక్షలకు పెంచుతుందని అధికారి తెలిపారు. విద్యుత్ బస్సుల రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం రూ. 20 లక్షల ప్రోత్సాహకాన్ని కూడా ఇస్తుందని ఆయన చెప్పారు.



ఒడిశా ప్రజలు మాత్రమే ప్రయోజనం:

పాలసీ డాక్యుమెంట్ ప్రకారం.. ఒడిశాలో శాశ్వత నివాసితులుగా ఉన్నవారికి ఈ ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. ప్రతి లబ్ధిదారుడు ప్రతి ఎలక్ట్రిక్ వాహన విభాగాన్ని ఒక్కసారి మాత్రమే కొనుగోలు చేసినందుకు ప్రోత్సాహకాన్ని పొందవచ్చు. ఈ విభాగంలో పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలకు నిధులు సమకూర్చడానికి ముసాయిదా %జుఎ% విధానం రూ.15 కోట్ల ప్రత్యేక నిధిని కూడా ప్రతిపాదిస్తుంది.

విద్యుత్ వాహనాల సంఖ్యను పెంచడమే లక్ష్యం:

సెప్టెంబర్ 2021లో అమల్లోకి వచ్చిన ఒడిశా ఎలక్ట్రిక్ పాలసీ 2021 రాబోయే నాలుగు సంవత్సరాలలో 20% కొత్త రిజిస్ట్రేషన్లకు ఎలక్ట్రిక్ వాహనాలు దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ లక్ష్యాన్ని సాధించలేకపోయారు. ఈ కాలంలో ఆ శాతం కేవలం 9% మాత్రమే. అందువల్ల ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. 2030 నాటికి 50% ఎలక్ట్రిక్ వాహనాలను కొత్త రిజిస్ట్రేషన్లలో కలిగి ఉండాలని రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎండిన రొయ్యలు తింటే ఎన్ని లాభాలో



తక్కువ ఖర్చుతో లెక్కలేనన్ని పోషకాలను కలిగి ఉన్న చేపలు వివిధ వ్యాధులకు కూడా ఔషధంగా పనిచేస్తాయి. అంతేకాదు.. ఎండిన చేపలు, రొయ్యలు ప్రోటీన్ అద్భుతమైన మూలం. ఇది ముఖ్యంగా తీరప్రాంత చేపలు తినే వారికి మంచి బలాన్ని ఇస్తుంది. ఎండు చేపలలో అధిక ప్రోటీన్ లభిస్తుంది.100 గ్రాముల చేపలో 60%–%80 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది చేపల రకాన్ని బట్టి మారవచ్చు. అందువల్ల పోషకాహార లోపం ఉన్న పిల్లల పెరుగుదల, కండర ద్రవ్యరాశిని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, పెరుగుదలను ప్రేరేపించడం వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, ఎండిన రొయ్యలు తినటం వల్ల కలిగే అనేక ఇతర ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..ఎండు రొయ్యల్లో ఖరీరానికి కావాల్సిన ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కాల్షియం, ఐరన్, మేగ్నీషియం, ఫాస్పరస్, పోటాషియం, జింక్, సెలీనియం, అయోడిన్, రాగి, మాంగనీస్, సోడియం వంటి ఖనిజాలు మన ఆరోగ్యానికి అత్యవసరమైనవి. ఇవన్నీ ఎండు రొయ్యల్లో సమృద్ధిగా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎండురొయ్యల్లో విటమిన్ బి12, పొటాషి యం, మెగ్నీషియం వున్నాయి. వారానికో పక్షానికో ఎండు రొయ్యలు తింటుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎండు రొయ్యలను తినడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనాలలో ఒకటి బరువును తగ్గించడం. ఎండు రొయ్యలు తింటే అందులో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి బరువు తగ్గుతారు.చిన్నరొయ్యల్లో విటమిన్లు, అయోడిన్, ప్రోటీన్లు, జింక్ పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గించుకునే ప్రయాణంలో ఉన్నవారు అదనపు పౌండ్లను తగ్గించుకోవాలని చూస్తున్న వారికి ఇవి మంచి ఎంపిక. జుట్టు కుదుళ్లు గట్టిగా వుంచడంలో ఎండు రొయ్యలు ఎంతో మేలు చేస్తాయి. రొయ్యల్లో వుండే సెలీనియం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు సూచించాయి. శరీరం రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ఎండురొయ్యలు ఎంతో మేలు చేస్తాయి. రొయ్యల్లో అయోడిన్ కూడా కావాల్సినంతగా లభిస్తుంది. ఇది కూడా థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరచడానికి దోహదపడుతుంది.

ఎండు రొయ్యల్లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఇది కండరాలు, చర్మం, ఇతర శరీర కణాల నిర్మాణానికి, మరమ్మతుకు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రొయ్యల్లో లభించే ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, వాపును తగ్గించడంలో సహాయపడతాయి.



# ఆ'పన్ను'లకు ప్రయోజనమెంత?




సాధారణంగా పండుగల వేళ వ్యాపారాలు డిస్కౌంట్ సేల్ ప్రకటిస్తుంటారు. ఈసారి ఈ కార్యం కేంద్ర ప్రభుత్వమే చేపట్టింది. జిఎస్టి స్లాబ్ ల సవరణలపై కేంద్ర వస్తువుల, సేవల పన్నుల మండలి సిఫారసులను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాలుగు రోజుల క్రితం ప్రకటించారు. దసరా నవరాత్రుల తొలి రోజు అయిన ఈ నెల 22వ తేదీనుండి అవి అమలులోకి వస్తాయని ఆమె తెలిపారు. ఈ తగ్గింపుతో సర్వత్రా హర్షంతో కూడిన సందడి మొదలైంది.వాస్తవానికి ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసినట్లు కనిపిస్తాయి కానీ ఆ నిర్ణయాల వెనుక ఎన్నో మతలబులు ఉంటాయి. రాజకీయ పార్టీలకు పారిశ్రామికవేత్తల నుండి వందల కోట్ల విరాళాలు వస్తుంటాయి. అందుకు బదులుగా పాలకులు ఆ వ్యాపారులకు మేలు చేయక తప్పదు. ఏ వస్తువులైతే అమ్మకాలు లేక పారిశ్రామికవేత్తల గోడౌన్లలో కదలని స్టాక్‌గా మూలుగుతుంటాయో ఆ వస్తువుల ధరలపై పన్ను తగ్గించి, మార్కెట్లో వాటి కొనుగోళ్లు పెంచి, ప్రభుత్వాలు వారి రుణం తీర్చుకుంటాయి.జిఎస్టి తగ్గింపువల్ల సామాన్యులకు వస్తువుల ధరలు అందుబాటులో రావడం కన్నా వ్యాపారులకు అమ్మకాలు మాత్రం పెరుగుతాయి. వస్తువు అమ్మకంపై వ్యాపారికి రావలసిన సొమ్ము పూర్తిగా వస్తుంది. వారి లాభం పైసా తగ్గదు. మరోవైపు ప్రభుత్వ రాబడి తగ్గిపోతుంది. 2024 25 ఆర్థిక సంవత్సరంలో జిఎస్టి రాబడి దాదాపు రూ. 21 లక్షల కోట్లు. జిఎస్టి సవరణల వల్ల సుమారు రూ. లక్ష కోట్ల మేరకు తగ్గుదల ఉంటుందని గణాంకాలు తేల్చాయి. పన్నురాబడి తగ్గితే ప్రభుత్వాలు ప్రజలకు చేసే సేవల్లో కోత పడుతుంది. ఖజానా రాబడిని త్యాగంచేసే ఈ చర్యవల్ల ప్రభుత్వం వ్యాపారులకు పరోక్షంగా లాభం చేసినట్లే. అందుకే ఈ సీజన్ ప్రభుత్వం ప్రకటించిన డిస్కౌంట్ సేల్‌గా భావించాలి.కొత్త జిఎస్టి విధానం ప్రకారం ఇదివరకున్న నాలుగు స్లాబ్‌ల్లో రెండు పోయి, ఇక ముందు 12%, 18% మాత్రమే ఉంటాయి. 5%, 28% స్లాబ్ పన్ను వర్తించే వస్తువులను మిగతా రెండు స్లాబ్‌ల్లో సర్దుబాటు చేస్తారు. కొన్ని వస్తువుల కోసం కొత్తగా 40% స్లాబ్‌ను తెచ్చిన విషయానికి మాత్రం పెద్దగా ప్రచారం ఇవ్వడం లేదు. 10% జిఎస్టి తగ్గడం వల్ల కార్లు, బైకులు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఎసిలు ఇక చౌకగా లభిస్తాయని లెక్కలు చెబుతున్నాయి. అంటే 28% నుండి 18% కి మారిన జాబితాలోని వేయి రూపాయల వస్తువు ఇకముందు రూ. 9 వందలకు లభించాలి. అది సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే బొగ్గుపై 5% ఉన్న స్లాబ్‌ను ఏకంగా 18%కి మార్చారు. పరిశ్రమలకు అవసరమయ్యే విద్యుత్ ధర బొగ్గు ధరపై ఆధారపడి ఉంటుంది. రూ. 105కు లభ్యమయ్యే బొగ్గుకు ఇకనుంచి రూ. 118 వెచ్చించాలి. అలా వస్తు ఉత్పత్తి ఖర్చు పెరగడంతో వస్తువు ధరపై దాని ప్రభావం పడుతుంది. స్లాబ్ తగ్గినా వస్తువు ధర పెరగడం వల్ల కొనుగోలుదారులకు దక్కే ప్రయోజనం చెప్పినంతగా ఉండకపోవచ్చు. మటన్‌పై పన్ను తగ్గించి మేక మేతపై పన్ను పెంచినట్లుంది ప్రభుత్వం తీరు.ఇక కొత్తగా ప్రవేశపెట్టిన 40% స్లాబ్ విషయానికొస్తే- దాని పరిధిలోకి పాన్ మసాలా, గుట్కా, సిగరెట్, బీడీ, జర్దా, పొగాకు ఉత్పత్తులు, శీతల పానీయాలు వస్తాయి. ఇదివరకు వీటికి 28% టాక్స్ వర్తించేది. మరిన్ని రకాల వడ్డింపులు కలిసి ఈ వస్తువుల ధరపై మొత్తంగా 88% పన్ను భారమే ఉంటుంది. ఇంతగా వీటిని ప్రియం చేయడానికి కారణం వాటి వాడకాన్ని తగ్గించడమే అని ప్రభుత్వం చెబుతోంది. సిగరెట్ ధర పెరిగిందని తాగేవాడు తగ్గిస్తాడని, మానేస్తాడని నమ్మలేము. అదొక అలవాటు. మరో అవసరమైన చోట ఖర్చు తగ్గిస్తారు తప్ప వీటి వాడకం తగ్గించడం కష్టం. ఈ రోజుల్లో వస్తున్న సినిమాల్లో పాత్రధారులు ఆఫీసుల్లో, బహిరంగ ప్రదేశాల్లో యథేచ్ఛగా దమ్ము లాగేస్తున్నారు. పోలీసు పాత్రలైతే మరీ ఎక్కువ. 'హానికరం' అనే ప్రకటన కూడా స్క్రీన్‌పై కనపడదు.సెన్సార్ సమయంలో వీటిని కట్టడి చేయాలి. ఇలాంటి దురలవాట్లకు ప్రోత్సహించే సినిమాలకు అవార్డులు ఇవ్వకూడదు. ప్రభుత్వం వీటిని గాలికి వదిలేసి తాగితే కష్టార్జితాన్ని లాగేసుకుంటామని సామాన్యుడి వెంటపడడం సరికాదు. మరో విషయమేమంటే- ఇప్పుడు 40% స్లాబ్‌లోకి వచ్చిన వాటిలో నకిలీ సరుకే ఎక్కువ. అక్రమ రవాణాకు కొదువే లేదు. తక్కువ ధరకు ఏది దొరికితే దాన్నివాడతారు. అలా నకిలీ సరుకు మార్కెట్లో వెల్లువెత్తే ప్రమాదం ఉంది. వాటిని కట్టడి చేసేంత మంది మార్బలం ఆ శాఖకు లేదు. పట్టుబడ్డ దానికన్నా ఎంతో ఎక్కువ దొంగ సరుకు వినియోగదారులకు చేరుతోంది.ఏ రకంగా చూసినా 40 % స్లాబ్ ఓ ప్రమాదకర సూచికగానే కనబడుతోంది. దురలవాట్ల మాన్పింపుకు ఔషధంగా భావిస్తున్న ఈ భారమైన స్లాబ్ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి.

## చికిత్స పొందుతూ గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

**సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్:**



చికిత్స పొందుతూ గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందిన ఘటన నారాయణ రావుపేట మండలం కోదండ రావుపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన గ్యాదపక రమేష్ (38) గత కొంత కాలంగా గ్రామ పంచాయతీ లో మల్టిపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. రెండు నెలల క్రితం బైక్ ఆక్సిడెంట్ అవడంవల్ల వెన్నుపూస విరగడంతో కాళ్లు రెండు చేతులు చచ్చుబడి పోయాయి. సిద్దిపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం అందించగా తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. మృతునికి ముగ్గురు కూతురులు ఉన్నారని ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు నాయకులు కోరారు.

## మీకు థైరాయిడ్ సమస్య ఉందా.?

ఒక్కసారిగా బరువు పెరగడం లేదా తగ్గడం, తరచుగా జలుబు, దగ్గు రావడం, మొటిమలు, ఆందోళన.. ఇవి థైరాయిడ్ లక్షణాలు. థైరాయిడ్ సమస్యలు దీర్ఘకాలికంగా ఉంటాయి. థైరాయిడ్ బయటపడితే రోజూ మందులు వాడాల్సి ఉంటుంది. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి మందులు అవసరం..శరీరంలో థైరాయిడ్ హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి మందులు అవసరం. అయితే కేవలం మందులు మాత్రం తీసుకుంటే సరిపోదు. కొన్ని ఆహార జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న రోగులు అస్సలు తినకూడని 5 ఆహారాలు ఇవే. వీటిని తింటే తీసుకునే మందుల ప్రభావాన్ని కూడా పాడు చేస్తాయి. థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు సోయా ఆహారాలకు దూరంగా ఉండాలని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది థైరాయిడ్ మందులు సరిగా పనిచేయకపోవడానికి కారణమవుతుంది.శరీరంలో థైరాయిడ్ హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి మందులు అవసరం. అయితే కేవలం మందులు మాత్రం తీసుకుంటే సరిపోదు. కొన్ని ఆహార జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న రోగులు అస్సలు తినకూడని 5 ఆహారాలు ఇవే. వీటిని తింటే తీసుకునే మందుల ప్రభావాన్ని కూడా పాడు చేస్తాయి. థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు సోయా ఆహారాలకు దూరంగా ఉండాలని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది థైరాయిడ్ మందులు సరిగా పనిచేయకపోవడానికి కారణమవుతుంది.సోయాబీన్స్, సోయా పాలు, టోఫు వంటి వాటికి దూరంగా ఉండాలి. క్యాబేజీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు థైరాయిడ్ మందుల ప్రభావాన్ని తగ్గిస్తాయి. ఈ థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు క్యాబేజీ వంటి కూరగాయలకు దూరంగా ఉండాలి.ప్యాక్ చేసిన, ప్రాసెస్ చేసిన ఆహారాలు థైరాయిడ్ రోగుల్లో బరువును పెంచుతాయి. శారీరక సమస్యలను పెంచుతాయి. ఇటువంటి ఆహారాలలో ఉప్పు, చక్కెర అధికంగా ఉంటాయి. దీనివల్ల సమస్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు పోషకాహార నిపుణులు.మీకు థైరాయిడ్ ఉంటే స్వీట్లను తినడం మానుకోవాలి. మితంగా చక్కెర తినాలి. ఇవి థైరాయిడ్ సమస్యలున్న వారు బరువును మెయింటైన్ చేయడం కష్టతరం చేస్తాయి. కాబట్టి తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి. ఇవి తింటే మరిన్ని కొత్త సమస్యలు వస్తాయి. థైరాయిడ్ సమస్యలు ఉన్న వారు ఎక్కువగా కాఫీని తాగకూడదు. ఖాళీ కడుపుతో కాఫీ తాగ కూడదు. థైరాయిడ్ మందులు తీసుకునే అరగంట ముందు, తర్వాత కూడా కాఫీ తాగకూడదు. కాదని తాగితే సమస్య మరింత పెడుతుందని అంటున్న ఆరోగ్య నిపుణులు.



## సామాన్యులకు గుడ్‌న్యూస్..

**- ఈ పాల ధరలు తగ్గింపు**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు తర్వాత చాలా వస్తువులు చౌకగా మారనున్నాయి. నిత్యావసర సరుకుల నుంచి పాల వరకు అన్నింటి ధరలు భారీగా తగ్గనున్నాయి. ఇప్పుడు పాల ధరను కూడా తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది ఓ కంపెనీ. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి తమ పాల ఉత్పత్తుల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటన చేసింది.వినియోగదారులకు శుభవార్త చెప్పింది మదర్‌డైరీ. పాల ధరలో లీటరుకు రూ.2 తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ఇటీవల (వస్తువులు మరియు సేవా పన్ను) తగ్గించడం వల్ల కలిగే ప్రత్యక్ష ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించే లక్ష్యంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. మదర్ డెయిరీ తన పాలు, ఆహార ఉత్పత్తుల విభాగంలో ధరలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. తగ్గించిన ధరలు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వస్తాయని బ్రాండ్ తెలిపింది.అనేక నిత్యావసర వస్తువులపై పన్నులను తగ్గించడం లేదా రద్దు చేయడం ద్వారా సంస్కరణల నేపథ్యంలో ఈ కోత వచ్చింది. మదర్ డెయిరీ తన మొత్తం పోర్ట్‌ఫోలియో ఇప్పుడు అత్యల్ప స్లాబ్ కిందకు వస్తుందని తెలిపింది. వినియోగదారుల కేంద్రీకృత సంస్థగా తాము 100% పన్ను ప్రయోజనాన్ని అందజేస్తున్నామని మదర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ బాండ్లిష్ అన్నారు.పనీర్, వెన్న, చీజ్, నెయ్యి, మిల్క్ షేక్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ ఇష్టమైన వస్తువుల ధరలు కూడా తగ్గుతున్నాయి. ఉదాహరణకు 500 గ్రాముల వెన్న ప్యాక్ ధర ఇప్పుడు రూ.305కి బదులుగా రూ.285కి చేరుకోగా, బటర్ స్కాచ్ కోన్ ఐస్ క్రీం ధర రూ.35 నుండి రూ.30కి తగ్గింది.కానీ మీ రెగ్యులర్ పౌచ్ పాలు చౌకగా లభిస్తాయని ఆశించవద్దు. ఎందుకంటే ఇది ఎల్లప్పుడూ జీఎస్టీ నుండి మినహాయించింది. రోజువారీ పాలీ ప్యాక్ పాలు (పూర్తి క్రీమ్ పాలు, టోన్డ్ పాలు, ఆవు పాలు మొదలైనవి) ఎల్లప్పుడూ జీఎస్టీ నుండి మినహాయించి ఉన్నాయి. అలాగే కొనసాగుతున్నాయి. దాని జీఎస్టీ పై ఎటువంటి ప్రభావం ఉండదు అని డెయిరీ మేజర్ తెలిపింది. పాడి పరిశ్రమ సహకార సంస్థ అమూల్ ఇప్పటికే పౌచ్ పాలపై రేట్లను తగ్గించబోమని స్పష్టం చేసింది. ఎందుకంటే దానిపై ఎప్పుడూ పన్ను విధించలేదు.

# విద్యుత్ సరఫరాలో ఎటువంటి లోపాలు ఉండకూడదు

**రాష్ట్ర సెక్రటరీ జనరల్ బిసి. రెడ్డి**

**సంగారెడ్డిలో పవర్ డిప్లమా ఇంజనీర్ల సర్వసభ్య సమావేశం**

**నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**విద్యుత్ శాఖ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి.**

**రైతాంగం, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి.**

**సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తామని హామీ.**

**సంగారెడ్డి, మెదక్ జిల్లాల ఇంజనీర్ల ఏకగ్రీవ నిర్ణయం**




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి, మెదక్ జిల్లాల పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర సెక్రటరీ జనరల్ పి. బిసి. రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి సభాధ్యక్షుడిగా మనోరంజన్ రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డిస్కమ్ కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాసులు, జే.నరేష్ కుమార్, చంద్రశేఖర్, తాజుద్దీన్ బాబా, ఎస్.రాజా, టీఎస్. దుర్గాప్రసాద్, ఆర్.శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ సమక్షంలో సంగారెడ్డి, మెదక్ జిల్లాల కొత్త కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన వారికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిసి. రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం తమ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించడం, అలాగే గృహ వినియోగదారులు, చిన్న వ్యాపారవేత్తలకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. అలాగే ప్రజలతో మమేకమై ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యుత్ శాఖ ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గం తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి, జిల్లాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. విద్యుత్ శాఖలో ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, వసతులు, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని బిసి.రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎస్ఈ శ్రీనాథ్, సంగారెడ్డి డివిజనల్ ఇంజనీర్ లక్ష్మణ్, పటాన్చెరు డివిజనల్ ఇంజనీర్ భాస్కర్ రావు, జహీరాబాద్ డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, జోగిపేట డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లాల నలుమూలల నుండి పవర్ డిప్లమా ఇంజనీర్లు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.నూతన కార్యవర్గం ఎన్నికతెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రకాష్ జాదావత్, కార్యదర్శి సిద్దరాజు, కోశాధికారి రాజేశ్వర్ స్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులు గా మధుసూదన్ రెడ్డి, అశోక్ కుమార్ లు ఎన్నిక య్యారు.



## భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు జర జాగ్రత్తగా ఉండండి మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలో భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య సూచించారు మరో రెండు రోజుల పాటు శుక్రవారం వరకు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు అందువలన అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రాకూడదని తెలిపారు పాటుపడ్డ ఇండ్లలో ఉండొద్దని మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు పంటి భద్రతమైన చోట ఉండాలని వారు కోరారు వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య తెలిపారు

## ఘనంగా బిజెపి వర్క్ షాప్ రక్తదాన శిబిరం

**గుమ్మడిదల మేజర్ న్యూస్**



గుమ్మడిదల మండల కేంద్రంలో ని చత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ ఆవరణంలో రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు సేవ పక్షం వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కావలి ఐలేష్ మాట్లాడుతూ... సామాజిక సేవలో ముందంజ, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడడమే బిజెపి లక్ష్యంగా శిబిరం ఏర్పాటు, వర్క్ షాప్ సభ్యుల ప్రత్యేక భాగ్య స్వామి పెద్ద ఎత్తున వాలంటీర్ల రక్తదానం చేశారు. బిజెపి వర్క్ షాప్ సమాజ సేవలో మరో అడుగు, రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు తలసాని వెల్ఫేర్ సొసైటీ వారి బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్లను జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అందజేశారు. అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సృజనలక్ష్మి ,రాఘవరెడ్డి ,రాంరెడ్డి ,మైపాల్ రెడ్డి ,సంజీవ్ ,బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ పై విచారణకు ఆదేశాలు

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పట్టణంలోని మంగళవారం రేషన్ షాప్ నెంబర్ 53 ను సబ్ కలెక్టర్ ఉమా హారతి అకస్మకంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ కు రేషన్ షాప్ పై విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు ఈ తనిఖీలు మరియు ఆదేశాలు రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచే దిశగా చేపట్టబడ్డాయి



## వికలాంగురాలి ఇంట్లో చోరీ

### జోగిపేట పోలీసులకు ఫిర్యాదు

**అందోల్ మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చదిన వికాలాంగురాలు సింగి లక్ష్మమ్మ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఇటీవల తాను బ్యాంకులో దాచుకున్న సుమారుగా 90 వేల రూపాయలను డ్రా చేసుకొని ఇంటికి తీసుకువచ్చి పెట్టెలో దాచిపెట్టుకుంది. ఈనెల 14న అదే గ్రామంలోని బంధువుల వద్ద రాత్రి పెద్దల దావత్ కు ఇంటికి తాళం వేసి వెళ్ళింది.రాత్రి భారీ వర్షం రావడంతో అక్కడే నిద్రకు ఉపక్రమించింది. మరుసటి రోజు 15న మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం తన ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉంది. వెంటనే ఇంట్లోకి వెళ్లి నగదు ఉందో లేదో అని పరిశీలించాగా దొంగతనం జరిగినట్లు నిర్ధారణకు వచ్చింది. ఈ విషయాన్ని జోగిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు గ్రామానికి వచ్చి విచారణ చేపడుతున్నారు. పూర్తిగా వికాలాంగురాలుగా ఉన్న ఆమె ను గ్రామస్తులు ఎంతో ఆప్యాయతగా చూసుకునేవారు. ఆమెను ఎక్కడికైనా తీసుకెళ్లాలంటే గ్రామస్తులు వచ్చి తీసుకు వెళ్లేవారు. అందరితో కలుపుగోలుగా ఉండే ఆమె ఇంట్లో దొంగతనం జరగడం ఏమిటి అని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఆమెకు ఎవరూ లేకపోవడంతో ఒక్కతే నివాసం ఉంటుంది. గతంలో కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు.